ong-5_ong-5.qxd 3/30/2026 12:23 AM Page 1



## గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యాభివృద్ధి పథకం అమలుపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో వారి నైపుణ్యాభివృద్ధికి ఉన్నతి ప్రాజెక్టు కింద తీసుకున్న చర్యలు, ఇతర ప్రాజెక్టుల అమలు, నిధుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద్ సమాధానమిస్తూ.. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల వారి జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం 2019 డిసెంబర్ నెలలో ఉన్నతి ప్రాజెక్టు ప్రారంభించిందని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నైపుణ్య శిక్షణ ఇచ్చి వారి జీవన ప్రమాణాలు పెంపుదల చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ పథకం కింద 100 రోజులు పని చేసిన 18-45 సంవత్సరాల వయస్సు గల వారు నైపుణ్య శిక్షణకు అర్హులని, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు, సంచార జాతులు, విముక్తి జాతులు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఇతర కుటుంబాలు, మహిళా నైపుణ్య శిక్షణకు అర్హులని తెలిపారు. సామాజిక ఆర్థిక కులగణనపై ఆధారపడి ఎంపికైన కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద 2021-21 లో రూ.7.64 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వబడిందని తెలిపారు. కేంద్ర నిధులు, 40 శాతం క్రింద రూ.443 కోట్లు రాష్ట్రాల నిధులు కేటాయించబడ్డాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# సిలిండర్ ఇవ్వకున్నా సరఫరా చేసినట్లు సందేశం

### - గ్యాస్ ఏజెన్సీలో సిబ్బంది చేతివాటం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రెండు వారాల క్రితం బుక్ చేసుకున్నా సిలిండర్ ఇవ్వలేదంటూ ఒంగోలు అన్నవరప్పాడులోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద కొందరు వినియోగదారులు ఆందోళనకు దిగారు. మంగళవారం లోడు వస్తుంది.ఇస్తామని నిర్వాహకులు సర్ది చెప్పడంతో శాంతించారు.ఒంగోలు నిర్మల్నగర్కు చెందిన వ్యక్తి ఈ నెల 7న గ్యాస్ బుక్ చేశారు. నేటికీ సరఫరా కాలేదు. చరవాణికి మాత్రం డెలివరీ చేసినట్లు సమాచారం వచ్చింది. దీంతో మంగమూరు రోడ్డు కూడలిలోని ఏజెన్సీకి వెళ్లి ప్రశ్నించినా సరైన సమాదానం లేదు.ఓటీపీ వచ్చినా సిలిండర్ ఇవ్వలేదంటూ జిల్లాలోని మరికొన్ని ఏజెన్సీల కార్యాలయాలకు వెళ్లి వినియోగదారులు నిలదీస్తున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి.కొన్ని గ్యాస్ ఏజెన్సీలతో పాటు కొందరు సిబ్బంది చేతివాటం కారణంగా వినియోగదారులు చుక్కలు చూస్తున్నారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 25, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఆ మేరకు నమోదు చేసుకున్న వారికి బండలు సరఫరా చేయకపోయినా డెలివరీ చేసినట్లు సందేశాలు వస్తున్నాయి. ఇలాంటివన్నీ దారి మళ్లుతున్నాయి. మరోవైపు వినియోగదారులకు మళ్లీ బుర్ చేసుకునే



అవకాశం ఉండడం లేదు.ఉమ్మడి జిల్లాలో ఐవోసీ, హెచ్పీ, బీపీసీ కంపెనీలకు సంబంధించి మొత్తం 184 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో 8,74,088 గృహ వినియోగ కనెక్షన్లు ఉన్నాయి.తక్కువగా వినియోగించే వారిని ఏజెన్సీ నిర్వాహకులు, డెలివరీ బాయ్లు గుర్తించి.వారి పేరిట బుక్ చేసి సదరు సిలిండర్లను నల్లబజారుకు తరలిస్తున్నారు.వీటిని ప్రధానంగా హోటళ్లు,రెస్టారెంట్లతో పాటు కేటరింగ్ సర్వీసులు నిర్వహించేవారికి అందజేస్తు న్నట్లు సమాచారం. నల్ల బజారులో ఒక్కో సిలిండర్ను డిమాండ్ను బట్టి రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో వినియోగదారుడికి ఓటీపీ రాకుండానే సరఫరా అయినట్లు సందేశాలు వస్తుండడం గమనార్హం. గ్యాస్ కొరత తలెత్తిన తొలినాళ్లలో పౌర సరఫరా, విజిలెన్స్ తదితర విభాగాల అధికారులు కొద్ది రోజుల పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహిం చారు. తరువాత ఆ ఊసులేదు. దీంతో సిలిండర్లు దారి మళ్లుతున్నాయి. మరోవైపు వినియోగదారులు బుకింగ్ కోసం ఎంత ప్రయత్నిస్తున్నా లైను కలవడం లేదు. దీంతో అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రయత్నిస్తున్న వారూ ఉన్నారు. ఇలా ఎన్నో ఇబ్బందులు పడి బుక్ చేసినా ఓటీపీలు రాలేదన్న కారణంతో సిబ్బంది సిలిండర్లు ఇవ్వడం లేదు. యంత్రాంగం స్పందించి పరిస్థితిని చక్కదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## మా స్థలాన్ని కబ్జా చేసి బెదిరిస్తున్నారు

### - మర్రిచెట్ల పాలెంలో భూకబ్జాపై బాధితుడి ఆవేదన

**ఒంగోలుకలెక్టరేట్, ప్రభాతవార్త**



చీమకుర్తి మండల పరిధిలోని మర్రి చెట్ల పాలెం గ్రామ సర్వే నెంబర్ 196/2, 196/3,196/4, 198/11 లో గల 318 గదుల స్థలాన్ని భూ కబ్జాదారులు, అవినీతి అధికారుల చెర నుండి కాపాడాలని పొదిలి మండలం దేవరపాలెం గ్రామానికి చెందిన పెండెల వెంకటసుబ్బయ్య మీడియా ముందు వాపోయారు. ఒంగోలులోని ఎంసీఏ భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకటసుబ్బయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో బయట వ్యక్తులు నుండి తమ తండ్రి భూమిని కొనుగోలు చేశారన్నారు. ఆ స్థలంలో మా తమ్ముడు గ్రానైట్ ఫ్యాక్టరీని నిర్వహించారు అన్నారు. అయితే గత కొంతకాలంగా గ్రానైట్ వ్యాపారం సక్రమంగా లేని కారణంగా ఫ్యాక్టరీని మూసి వేయడం జరిగింది అన్నారు. అయితే కొందరు భూబకాసురులు కన్ను తమ భూమి పై పడింది అన్నారు. బి నాగిరెడ్డి అనే వ్యక్తి భూమిని ఆక్రమించి, కులం పేరుతో బెదిరించేందుకు దాసరి రవి అనే వ్యక్తిని అడ్డు పెట్టుకున్నారన్నారు. విషయాన్ని మండల తహసిల్దార్, సీఐ లకు చెప్పిన ఫలితం లేదన్నారు. పైపెచ్చు అధిక మొత్తంలో తనను లంచం అడుగుతూ, ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిస్తావని బెదిరిస్తున్నారన్నారు. చివరకు ఒంగోలు కలెక్టర్ గ్రీవెన్స్ లో కూడా గత సోమవారం ఫైల్ పై సంతకం చేసేందుకు తనను నానా ఇబ్బందులు పెట్టారని వాపోయారు. కేవలం రెండు రోజులలో సర్వే చేసి రిపోర్ట్ ఇస్తామని తహసిల్దార్, జాయింట్ కలెక్టర్‌కు చెప్పినప్పటికీ వాస్తవ పరిస్థితులలో అధికారులు తనను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని, తమ భూమిని భూకబ్జాదారుల చెర నుండి విడిపించాలని కోరారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జె. పంగలూరు మార్చి 29 ప్రభాతవార్త**



గతంలో నీరు పేదలు, దళితులు, బలహీన వర్గాల బలవంతపు శ్రమకు గురవుతున్న దుస్థితి నుండి విముక్తి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలోనూ చేయూతనందించిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఒక్కరేనని మాజీ జెడ్పిటిసి సభ్యులు కుక్కపల్లి పద్మ ఏడుకొండలు అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మాజీ జెడ్పిటిసి సభ్యులు కుక్క పల్లి పద్మా ఏడుకొండలు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుక్కపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ స్థాపించి తొమ్మిది నెలల్లోనే ముఖ్య మంత్రి గా ప్రమాణస్వీకారం చేసి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజకీయంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిరని, గుడిసెలలో నివసిస్తున్న బడుగు బలహీన వర్గాలకు పక్కా ఇల్లు ఏర్పాటు చేశారన్నారు. 44 సంవత్సరాల టిడిపి రాజకీయ చరిత్రలో ఎన్నో ఆడుకోవల్లేదు కావాల్సి వచ్చింది అని, తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఒక్కడే సమర్థవంతంగా కార్యకర్తలో ఉత్సాహం నింపి, పనిచేసి పార్టీని అధికారం తీసుకొచ్చారు అన్నారు. అనంతరం స్వీటు పంచారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి వారి పాలెం సొసైటీ అధ్యక్షులు అలనేని బ్రహ్మానంద స్వామి, సర్పంచ్ రోతు సాంబశివరావు, వై సర్పంచ్ చింతల అనూష, ఎంపీటీసీ పూసల గంగాధర్, పంచాయతీ వార్డు మెంబర్ ఉదయగిరి నాగేశ్వరరావు, తాత త్రివేణి, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, కుక్క పల్లి ఆంజనేయులు, భాస్కర రావు, రామాంజనేయులు, శ్రీకాంత్, నరేష్, వెంకట సుబ్బారావు, ధూళిపాల సుబ్బారావు, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కోలాహలంగా వైసీపీ ప్రభ ఊరేగింపు

### - అభివాదం చేసిన బూచేపల్లి, మేరుగ

**చీమకుర్తి, మార్చి 29, ప్రభాతవార్త**





చీమకుర్తి లో రామతీర్థం గంగమ్మ తిరునాళ్ల సందర్బంగా వైస్సార్సీపీ ప్రభ ఊరేగింపు ఆదివారం కోలాహలంగా సాగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో చీమకుర్తి మెయిన్ రోడ్డు జనసంద్రంగా మారింది. జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి శాసన సభ్యులు, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు, సంతనూతలపాడు ఇంచార్జ్ మేరుగు నాగార్జునలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చీమకుర్తి బూచే పల్లి కళ్యాణ మండపం పక్కనే కట్టిన ప్రభ తడిక కు తొలుతగా బూచేపల్లి టెంకాయ కొట్టి ఊరే గింపు ప్రారంభించారు. బాణసంచా కాలుస్తూ డప్పుల చప్పులతో గుర్రాలపై బూచేపల్లి మేరుగా ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు.



ఓపెన్ టాప్ వాహనంపై బూచేపల్లి వెంకాయమ్మ ప్రజలకు అభివాదం చేశారు. ప్రత్యేక రథం పై నాయకులు ఎక్కి ఊరేగింపులో పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహానికి, ఎన్ఎస్పీ కాలనీ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేశారు. బస్టాండ్ సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ ల వద్ద కార్యకర్తలు భారీ గజమాలను నాయకులకు క్రేన్ సాయంతో వేశారు. చీమకుర్తి నుంచి నేరుగా రామతీర్థం నిధులోనికి ప్రభ తడికను తరలించి వందలాదిమంది కార్యకర్తల సాయంతో రథంపై ప్రభ తడికను నిలబెట్టారు. సోమవారం చీమకుర్తి నుంచి రామతీర్థం కు తెలుగుదేశం పార్టీ ప్రభ తడిక, మంగళవారం చీమకుర్తి నుంచి జనసేన పార్టీ ప్రభ తడికలు భారీ జన సందోహం మధ్య తరలి వెళ్ళనున్నాయి. ఈనెల 301 న చీమకుర్తిలో మందిరాల సంబరం, ఏప్రిల్ ఒకటిన రామతీర్థంలో గంగమ్మ తిరునాళ్ల జరపటానికి ఆయా రాజకీయ పార్టీలు సన్నాహాలు ప్రారంభించాయి.

## స్వర్ణ ఆంధ్ర2047 విజన్ ప్లాన్లో భాగంగా పీ4 కార్యక్రమం ప్రధమ వార్షికోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ-పీ కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 30, 2026 తేదీన మధ్యాహ్నం 2గంటలకు ఎన్టీఆర్ కళా క్షేత్రం ఒంగోలులో నిర్వహించబడుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలు అభివృదిన దిశగా ముందుకు సాగుతున్నాయి. ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మార్గదర్శులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొననున్నారు. కార్యక్రమంలో పీ 4 అమలు, విజయాలు, భవిష్యత్ కార్యచరణపై సమీక్ష నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, మార్గదర్శులు, ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## అభివృద్ధి చేసి చూపిస్తాం : మంత్రి డోల

**కొండపి, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ చెప్పిన వాగ్దానాన్ని నెరవేర్చి గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు ఆదివారం కొండేపి మండలంలోని గోగినేని వారిపాలెం నిర్మించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవానికి విచ్చేసి ఆయన మాట్లాడారు ఒక గోగినేనివారిపాలెం గ్రామంలోని దాదాపు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన సైడ్ కాలువలు సచివాల భవనాలు గ్రామీణ వైద్యశాల భవనం అంగన్వాడీ కేంద్రం భవనాల ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయంటే ఒక తెలుగు దేశం పార్టీ హయంలోని ఈ అభివృద్ధి కార్యక్రమాలను బట్టి అర్థం చేసుకోవచ్చు అన్నారు నిరంతరం కొండేపి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యమై శ్రమిస్తున్న కుటుంబం మాజీ మంత్రివర్యులు కీ,శే దామచర్ల ఆంజనేయులు కుటుంబమని రాష్ట్ర మార్కం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు ఆయన మనవడుగా ఆయన ఆశయ సాధనలో నిలిచి ప్రజలకు సేవ చేయటం ఎంత ఆనందంగా ఉందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గొర్రె పాట రామయ్య ,చౌదరి మండల అధ్యక్షుడు వసంతరాయుడు, చోడవరం సొసైటీ అధ్యక్షులు ప్రసన్నలక్ష్మి నారాయణస్వామి, మండల నాయకులు, పాల్గొన్నారు

## ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ: ఎమ్మెల్యే బియన్

**చీమకుర్తి, మార్చి 29, ప్రభాతవార్త**



సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న నందమూరి తారక రామారావు ప్రజల కోసం పెట్టిన తెలుగుదేశంపార్టీ 44 వసంతాలు నింపుకొని, పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ అన్నారు. చీమకుర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చీమకుర్తి పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. పార్టీ కార్యాలయంలో టీడీపీ జెండాను ఆవిష్కరించి, అనంతరం టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సభ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్బంగా కేక్ కటింగ్ చేసి నాయకులకు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు అభిమానులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో మన్నం ప్రసాద్, అడకా స్వాములు, మండవ జయంత్, గొల్లపూడి సుబ్బారావు,గొట్టిపాటి రాఘవరావు, ముప్పూరి చలమయ్య, కాట్రగడ్డ రమణయ్య, కూనంనేని లోకేష్, ఉప్పుగుండూరి నాగేశ్వరావు,మద్దినేని హరిబాబు, తన్నీరు శ్రీనివాసరావు, వివరం గోవింద్, రంపటోటి అంకారావు, అబ్బూరి శ్రీనివాసరావు, కందిమళ్ల గంగాధర్, యడ్లపల్లి రామబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, గొల్లపూడి కోటేశ్వరావు, గోరంట్ల రామకృష్ణ, ఈర్ల నారాయణ, మూలే పాపిరెడ్డి, యడ్లపల్లి పిచ్చివీరయ్య, రామినేని యోగయ్య,తాతినేని శ్రీను, గంగుల శివపార్వతి, పారెళ్ళ హనుమంతరావు,ధనేకుల నాగయ్య, నర్రా నాగరాజు, కంకణంపాటి బుజ్జి,పోకూరి శేషారావు,



దాసరి సురేష్, యడ్లపల్లి సురేష్,పరాల బాల, పుత్తూరి వెంకట్రావు, పులిపాటి సాంబయ్య, చిరంజీవి , చింతగింజల శ్రీను,ఆవుల రాముడు,గురవయ్య,రాచర్ల శ్రీను,రఫి, జాకీర్, హిద్దు,అమానుల్లా,మస్తాన్ వలి,షరీఫ్, సూరంపల్లి రవి, గొల్లపూడి ఆదినారాయణ, మేదరమెట్ల రమణయ్య,పూనాటి కోటేశ్వరావు,గొల్లపూడివెంకటేశ్వర్లు, మన్నే శ్రీను, గల్లా రమణయ్య,ఉన్నం మురళి,మలినేని అశోక్,గోరంట్ల సుబ్బు,గొల్లపూడి శ్రీను,బ్నాశ సుబ్బారావు, సూరంపల్లి ఆంజనేయులు,కాట్రగడ్డ ఏడు కొండలు, దావులూరి అనిల్, నిడమనూరి వెంకట్రావు,గొల్లపూడి చిన్న, గోగినేని వెంకటేశ్వర్లు,జాగర్లమూడి హరి,గొట్టిపాటి సురేష్, పాండే ఆశీర్వాదం, కర్ణ ప్రసాద్, బిక్షాలు, ఏహోషువా,యోహాను,కోటేశ్వరావు,అనుబంధ విభాగాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తెలుగువారి ఆత్మగౌరవ ఉద్యమం

### - టిడిపి 44వ ఆవిర్భావ సభలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**





తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రాత్మక అవసరం అని అది తెలుగు వారి ఆత్మగౌరవ ఉద్యమం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అది కేవలం రాజకీయ పార్టీ గానే కాకుండా ఒక మహత్తర సామాజిక ఉద్యమంగా వెలుగుతుందని దామచర్ల పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. తొలుత ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండ్ నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు, దామచర్ల ఆంజనేయులు, పొనుగుపాటి కోటేశ్వరరావు విగ్రహాలకు ఎమ్మెల్యే దామచర్ల నివాళులర్పించి పూలమాలలో సమర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలతో 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తదుపరి ఒంగోలు నగరంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగు రాజకీయాలలో పెను సంచలనంగా ప్రజల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన బాటలోనే వారసత్వాన్ని కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయ నాయకత్వంతో అలాగే యువ నాయకుడు నారా లోకేష్ ప్రగతిశీల కృషి రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఎన్టీఆర్ నాటి కాలంలో అమలైన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీని అంతం చేస్తామన్న వారు అడ్రస్ లేకుండా పోయారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు దేశంలో ఎక్కడా లేని స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు మద్దతు శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అందించి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని ఎమ్మెల్యే దామచర్ల కొనియాడారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తను అందునా ముఖ్యంగా ఎటువంటి పోలీసుల కేసులకు భయపడకుండా ధైర్యంగా పార్టీలో పని చేసిన ముఖ్య నాయకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల దుశ్శాలువతో సన్మానించారు వారందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏవి కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు విజనరీ యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క కృషి వారి కార్యాచరణలకు సంబంధించిన ఏవి కార్యక్రమాలను తెరలపై ప్రదర్శించారు. దేశంలోనే ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమానికి వారి యొక్క జీవన విధానాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఏకైక పార్టీ అన్నారు. అన్ని విధాలుగా కార్యకర్తలను ఆదుకునే పార్టీ ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనని పలువురు వక్తలు అన్నారు. ఈ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో ఒంగోలు నియోజక వర్గం నుండి అన్ని స్థాయిలోనే నాయకులు మహిళలు యువత కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పలువురు నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

## నేడు హనుమంతరావు వైకుంఠ సమారాధన కార్యక్రమం

**అద్దంకి, మార్చి 29, ప్రభాతవార్త :**



అద్దంకి పట్టణానికి చెందిన మాజీ కిరణామర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అత్తులూరి హనుమంతరావు వైకుంఠ సమారాధన కార్యక్రమం సోమవారం జరగనున్నది. గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాలు వారి కుమారుడు,అద్దంకి మేజర్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, అద్దంకి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అత్తులూరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా వైకుంఠ సమా రాధన కార్యక్రమం అత్తులూరి విధి వారి స్వగృహంలో నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### - పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ద్వారా విస్తృత అవగాహన: జిల్లా ఎస్పీ

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పలు వినూత్న చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా టోల్ గేట్లు, ఒంగోలు టౌన్ మరియు ఇతర ముఖ్య ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్, చర్చి సెంటర్, మంగమూరు రోడ్డు, టంగుటూరు టోల్ గేట్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధుల్లో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్ వినియోగించి వాహనదారులకు సూచనలు తెలియచేస్తున్నారు. ప్రజలతో మాట్లాడి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డుమీద వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవ్ చేసే వారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదమని, ఇది మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామన్నారు.

# 1న యోగ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల

**బల్లికురవ, మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలోని కూకట్లపల్లి పంచాయతీ పరిధిలో బొగ్గులకొండ క్షేత్రం వద్ద వేంచేసియున్న యోగ ప్రసన్నాంజనేయస్వామి 49వ వార్షిక తిరుణాల మహోత్సవం వచ్చే నెల 1వ తేదీన నిర్వహించనున్నారు. తిరుణాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ తాళ్ల శివశంకర్‌రెడ్డి తెలియజేశారు. ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఆధ్వర్యంలో తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా ఉదయం 6గంటల నుంచి స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, తమలపాకుల అర్చన, విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ చేపడుతున్నట్లు వివరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ, విద్యుత్ ప్రభతో పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. పరిసర గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ

## - క్లస్టర్ ఇన్‌చార్జి మలినేని గోవిందరావు



**బల్లికురవ, మార్చి 29, ప్రభాతవార్త**

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని బల్లికురవ క్లస్టర్ ఇన్‌చార్జి మలినేని గోవిందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ, వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్, గొట్టిపాటి విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు పురుడు పోసుకున్న ఒక ప్రాంతీయ పార్టీ, అతి బలవంతమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ఆంధ్ర రాష్ట్రంలో కూకటి వేళ్ళతో పెకిలించి వేసింది అన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ రాజకీయ రంగంలో వారికి సముచిత స్థానం కల్పించిన ఘనత ఆనాటి ఎన్టీ రామారావుకి, నేటి అమరావతి సృష్టికర్త చంద్రబాబుకి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణలకు కొత్త అర్థం చెప్పిందన్నారు. విద్యావంతులు, దళితులు, మహిళలు, బీసీలకు చట్టసభలలో సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతమన్నారు. ఆత్మగౌరవ నినాదంతో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీని ఆంధ్ర రాష్ట్రం ఉన్నంత వరకు సుశిక్షితులైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాపాడుకుంటారన్నారు. అనంతరం మిఠాయిలు పంచారు. మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, సర్పంచ్ పందిరి అంజిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, మాజీ సర్పంచ్ కాశయ్య, చల్లగుండ్ల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఉప్పుమాగులూరు నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా తెలుగు యువత నేత చిడిపోతు నరేంద్ర, ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు అమర్‌నేని వినోద్, నీటి సంఘం అధ్యక్షులు కక్కెర సుబ్బారావు, మాజీ సర్పంచ్ కాశయ్య, తదితరులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

**బల్లికురవ, మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనల అనంతరం మట్టలకు రంగురంగుల పూలు అలంకరించి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత బోధకులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు యెరూషలేము నగరంలో ప్రవేశించిన జ్ఞాపకార్థం, గుడ్ ఫ్రైడ్‌కు ముందు వచ్చే ఆదివారం జరుపుకునే ముఖ్యమైన పర్వదినం అని వివరించారు. మట్టల చేత బూనిన చిన్నారులు హోసన్న నామం స్మరిస్తూ పరిశుద్ధ ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారంతో ప్రారంభమైన పరిశుద్ధ వారోత్సవాలు గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినం వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు చర్చిలలో అధిక సంఖ్యలో ప్రార్ధనలలో పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య ప్రదాత సీఎం సహాయనిధి - ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, మార్చి 29, ప్రభాతవార్త**



పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 67 మంది లబ్దిదారులకు మొత్తం రూ.28,96,506 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా బలహీన వర్గాలకు అత్యవసర వైద్య సేవలు అందేలా సీఎం సహాయనిధి గొప్ప ఆదరణ పొందుతోందన్నారు. ఖరీదైన వైద్యం పొందలేని పేదలకు ఈ పథకం జీవనాధారంగా మారిందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు కుటుంబాలకు తన సిఫార్సుతో సహాయం అందడం సంతోషకరమని పేర్కొన్న ఆయన, ప్రజలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ వాహనాలు వారి రోజు వారీ జీవనాన్ని సులభతరం చేసి స్వయం ఆధారితకు దోహదం చేస్తాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# సామాన్యుడి స్వరమై ఆవిర్భవించిన పార్టీ టీడీపీ

## - ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వసంతాల వేడుక

## - ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, మార్చి 29, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌ను ఎమ్మెల్యే, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులను సన్మానించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదు, సామాన్యుడి స్వరంగా ఆవిర్భవించిన మహత్తర ఉద్యమం అని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో గర్వంగా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన దూరదృష్టి నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగువారు గర్వంగా జరుపుకునే పండుగలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఒకటని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, పోద వీరయ్య, కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్లు మాలంపాటి సత్యనారాయణ, కారుమంచి కృష్ణ, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టల ఆదివారం ర్యాలీలో పాల్గొన్న చిన్నారులకు

## మజ్జిగ ప్యాకెట్లు అందించిన ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు

**యర్రగొండపాలెం, మార్చి 29, ప్రభాతవార్త**



మట్టల ఆదివారం ర్యాలీ యర్రగొండపాలెం పట్టణంలో అంబేద్కర్ నగర్‌లోని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి వారి ఆధ్వర్యంలో పాస్టర్ రెవ కే.సుజనారావు పర్యవేక్షణలో 200 మంది సండే స్కూల్ చిన్నారులతో ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న చిన్నారులకు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ పాల్గొని వారందరికి మజ్జిగ ప్యాకెట్లను అందించి సేవకు మానవత్వం చూపించడంలో కులాలు, మతాలకు తావులేదని అందరు సమానమే అందరూ భారతీయులమే ఓ సందేశం సారంశం కనపడిందని చర్చ పట్టణంలో సాగింది. ఖర్జూరపు మట్టల ఆదివారం అనేది క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు. ఇది యేసుక్రీస్తు యెరూషలేములోకి ప్రవేశించిన సందర్భంగా ఆయనకు ఖర్జూరపు మట్టలతో ప్రజలు ఘన స్వాగతం పలికిన జ్ఞాపకార్థంజరుపుకుంటారు. అలాంటి ఓ మంచి జ్ఞాపకార్థపు రోజు ర్యాలీలో పాల్గొన్న చిన్నారులకు యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ ర్యాలీలో పాల్గొని ఎండ తీవ్రతతో అలసట చెందిన చిన్నారులకు మజ్జిగ ప్యాకెట్లను అందించి తన సేవ గుణం చాటుకోవడం పట్ల క్రైస్తవ సంఘం పెద్దలు ఇస్మాయిల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మెదబలిమి మౌంట్‌మాటన్, అడిపి కరుణాకర్, అడిపి సుందర్ కుమార్, తూమాటి మనేసే, రాయపూడి గాబ్రియల్, సండే స్కూల్ టీచర్లు యవనస్తులు, స్త్రీల సమాజం వారు, లూథరన్ చర్చి గస్తులు పాల్గొన్నారు.

# పెద్దదోర్నాలలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**పెద్దదోర్నాల, మార్చి 39, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు నాయకత్వంలో దోర్నాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఎదురు శ్రీశైలం రోడ్డులో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సేవే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని అన్నారు. ఆదర్శ నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ చేతల మీదుగా టీడీపీ ఆవిర్భవించింది. దార్శనిక నాయకుడు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రజ్వరిల్లుతున్న తెలుగుదేశం పార్టీ గ్రామీణ అభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి కల్పించడంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, టీడీపీ లీడల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, టీఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు ఈదర మల్లయ్య, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, షేక్ మౌలాలి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్స్ పట్ల జాగ్రత్త

## - బంగారు ఆభరణాలు ధరించి ఒంటరిగా తిరగవద్దు

## - ఎస్సై ఎస్.వెంకటరమణయ్య సూచనలు





**పెద్దదోర్నాల, మార్చి 29, ప్రభాతవార్త**

చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు లక్ష్యంగా ఇటువంటి దొంగతనాలు జరుగుతున్నాయి. బంగారం విలువ పెరగడం వలన ఈ నేరాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. బంగారు గొలుసులు ఆభరణాలు ధరించి ఒంటరిగా బయటకు తిరగవద్దు, జనసంచారం ఉన్న ప్రదేశాలలో మాత్రమే వెళ్లండి, వెనుక నుంచి వచ్చే అనుమానిత వాహనాల పట్ల అలర్ట్‌గా ఉండండి, గుంపులలో బ్యాగులు లేదా ఆభరణాలు కవర్ చేసుకోవాలి, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాలలో అప్రమత్తంగా ఉండాలి, రోడ్లపై నడిచేటప్పుడు అనుమానస్పదంగా తిరిగే వ్యక్తులను గమనించాలి, మొబైల్లో మాట్లాడుతూ లేదా దృష్టి మళ్లించి నడవకూడదు, ఒంటరిగా ప్రయాణించే సమయాలలో విలువైన ఆభరణాలను దాచుకోవాలి, బైకులపై ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా దగ్గరకొస్తే వెంటనే అప్రమత్తం కావాలి, అవసరమైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి, దొంగతనం జరిగినట్లయితే వాహన నంబర్ లేదా గుర్తులను గమనించండి, అత్యవసర పరిస్థితులలో 100 లేదా 112 కాల్ చేయండి, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టుటకు పోలీసులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండడం అత్యంత అవసరం. జాగ్రత్తే రక్షణ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ భద్రతపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు సూచనలు చేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీకి 44 ఏళ్ళు

**యర్రగొండపాలెం, మార్చి 29, ప్రభాతవార్త**



తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఢిల్లీ నడివీధుల్లో తెలుగువాడి ఆత్మగౌరవం తాకట్టు పెట్టబడుతుంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఆ నాడు పార్టీ పుట్టిందని, ఆ పార్టీకి నేటికి 44 ఏళ్ల అని తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎరిక్షన్‌బాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకం సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్దఘనంగా జరిగింది. అనంతరం వైఎస్సార్ సెంటర్ వద్ద గల తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి తెలుగువారి గుండెల్లో ఆత్మగౌరవాన్ని పురికొల్పి ప్రపంచం మొత్తం తెలుగువారి గురించి తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడుకునేలా చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బయయ, మాగులూరి వెంకటేశ్వర్లు, కేశినపల్లి మల్లిఖార్జున, పేరం రమణారెడ్డి, కొప్పర్తి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ మంత్రు నాయక్, ముస్లిం నాయకులు షేక్ ఇస్మాయిల్, షేక్ మస్తాన్‌వలి, ముత్తూలూరి మల్లిఖార్జున చారి, పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపైనే ఆ పాప చదువులు

### - తల్లితండ్రి లేని ఆ పాపకు అవ్వే అన్ని

**యర్రగొండపాలెం, మార్చి 29, ప్రభాతవార్త**





ఒక బాలిక ప్రధాన రహదారి ప్లాట్ ఫారం పైన చదువుతుంది. స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న ఆమె ఫుట్‌పాత్‌పై కూర్చొని సీరియస్‌గా రాసుకుంటుంది. ఆ రోడ్డున వెళ్లే వాహనాల శబ్దాలను లెక్కచేయక తన చదువుపైనే నిమగ్నమైంది. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికి కొందరు విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తారు. అయితే కనీస సౌకర్యాలు కూడా లేని పేద పిల్లల్లో కొందరు చదువు పట్ల ఆసక్తిని చూపడంతో పాటు అందుబాటులో ఉన్న వాటిని తమకు అనుకూలంగా మార్చుకుంటారు. ఇదే కోవకు చెందిన ఒక పేద బాలిక స్కూల్ తర్వాత ఫుట్‌పాత్‌పైనే చదువుకుంటుంది. ఉదయం 6గంటల నుంచే ఇలా రోడ్డుపై హోంవర్క్ చేస్తుంది. ఆ రోడ్డున పోయే వాహనాల శబ్దాలు, హారన్‌మోతలు ఆమె చదువు దీక్షను భగ్నం చేయలేకపోయాయి. కాగా తల్లి తండ్రి లేని ఆ పాప అవ్వ దగ్గరే ఉంటుంది. ఆ పాప భారాన్ని ఆ అవ్వే మోస్తుంది. జాతీయ రహదారి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ముందు తోపుడు బండిపై జామకాయలను అమ్ముకొని జీవిస్తుంది. తనతో పాటు ఆ పాప కూడా అవ్వవెంటే ఉంటూ సమయానికి ప్రభుత్వ బడికి పోయి ఆ తరువాత రహదారి పైనే అవ్వతో పాటు తన చదువులు కొనసాగిస్తుంది. పాపం ఆ అవ్వకు కూడా ప్లాట్ ఫారం మీద వ్యాపారం చేసుకోవడానికి ఆ పరిసరాల దుకాణ దారులు అడ్డుకుంటు ఉండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఎక్కడ అమ్ముకోవాలో ఒక చోటు అంటు లేకుండా పోయిందని ఆమె వాపోతుంది. చదువు పట్ల ఆ బాలిక శ్రద్ధ, అంకితభవంపై అక్కడి వారు ప్రశంసలు కురిపించారు. ఇలాంటి పిల్లలు తమ భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తారని కొందరు కొనియాడారు. ఆ బాలికకు దేవుడ అండగా నిలవాలని, చల్లగా చూడాలని మరికొందరు ఆశీర్వదిస్తున్నారు.

# ముండ్లమూరులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముండ్లమూరు, మార్చి 29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, ముండ్లమూరు మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, ముండ్లమూరు మండల క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**పసుపుగల్లులో :**

ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పసుపుగల్లు గ్రామ స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి, తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్.

## రైతు సంఘం మండల కమిటీ సమావేశం

**ముండ్లమూరు, మార్చి 29, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముండ్లమూరు మండల కమిటీ సమావేశం గాలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వేంపాడులో జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జే.జయంతి బాబు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రైతులు పరిస్థితి బాగాలేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయంలో నష్టాలు వచ్చి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అవి ఆత్మహత్యలు కాదు, ప్రభుత్వ హత్యలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరలను అమలు జరిపి ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి పంట ఏడుకొండలు మాట్లాడుతూ ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గంగినేని సత్యనారాయణ, అనుపరెడ్డి, ఆదినారాయణరెడ్డి, తప్పెట కొండయ్య, ఎస్కే మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**తాళ్లూరు, మార్చి 29, ప్రభాతవార్త**



మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి, ఆర్ఏ కాటూరి ప్రసాదు, సిబ్బంది పర్యవేక్షించారు.

# తెలుగు ప్రజల హృదయాల్లో టీడీపీది సుస్థిర స్థానం

## - దర్శి టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్

**తాళ్లూరు, మార్చి 29, ప్రభాతవార్త**



తెలుగు ప్రజల హృదయాల్లో టీడీపీది సుస్థిర స్థానం సంపాదించిందని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు పేర్కొన్నారు. మండల కేంద్రం తాళ్లూరులోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ లక్ష్మి, లలిత్‌సాగర్‌లు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. భారీ కేక్ ను కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా లక్ష్మి, లలిత్ సాగర్ లు మాట్లాడుతూ తెలుగు వారి గొప్ప తనం, తెలుగుజాతి మహోన్నత స్థానం ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అన్నారు. కేంద్రంలో కానీ రాష్ట్రంలో కానీ తెలుగుదేశం పార్టీ ఒక సమున్నత స్థానం పొందిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎంతో కృషి చేస్తున్నారని, అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇచ్చి ముందుకు సాగు తున్నారని అన్నారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే మండలం లో అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, మానం రమేష్ బాబు, గొల్ల పూడి వేణు బాబు, ఐ . వెంకటేశ్వర్‌రెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, కైపు రామ కోటిరెడ్డి, రాచకొండ వెంకట్రావు, కైపు నాగార్జున రెడ్డి, పుట్టా నరసింహారావు, గంగిరెడ్డి కృష్ణారెడ్డి, యాతం చవిటీ రెడ్డి, శివ నాగిరెడ్డి, ఎన్. కళ్యాణ్ చక్రవర్తి, రావి నూతల పరిశుద్ధ రావు, జాష్టి శ్రీను, ఎన్. విద్యా సాగర్, సోము శ్రీనివాస్‌రెడ్డి, చాట్ల దాని, పెరిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సుమధుర గాయకుడు ఘంటసాల మాస్టర్

**ఒంగోలు, మార్చి 29, ప్రభాతవార్త**



పాటలతో, గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం హుషారైన గీతాలతో ఎన్టీఆర్ కళాక్షేత్రం పులకించిపోయింది. మధుర గాయకులు నందిగామ రసూల్, నరసరావుపేట బాలరాజు ఘంటసాల, బాలు పాటలతో ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. వీరికి సుప్రసిద్ధ గాయనీమణులు జూనియర్ చిత్ర, ఉగాది పురస్కార గ్రహీత సుధారాణి సుశీలమ్మ, జానకమ్మ పాటలను రస రమ్యంగా ఆలపించి పాత పాటల ప్రియుల అభినందనలు అందుకున్నారు. ఘంటసాల నేషనల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు టి.విజయకాంత్ సారథ్యంలో ఏర్పాటుచేసిన సంగీత విభావరి అత్యంత ప్రేక్షకులకు వీనులవిందు చేసింది. గాయని గాయకుల మధురమైన పాటలకు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ కవి పొన్నూరు వేంకట శ్రీనివాసులు సుమధురమైన వ్యాఖ్యానాన్ని అందించి ప్రేక్షకుల కరతాల ధ్వనులు అందుకున్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన సినీ సంగీత విభావరి ముత్తుస్వామి దీక్షితార్ రచించిన వాతాపి గణపతిం భజే ప్రార్థనా గీతంతో ప్రారంభమై హాయి హాయిగా ఆమని సాగే అంటూ ఖుషి ఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ అంటూ పలకరించి కలల అలలపై తేలి ఆడించి, హాయి హాయిగా ఆమని సాగే అంటూ సాగిన పాటల మాధుర్యం ప్రేక్షకుల మనసులను మైమరిపించింది. ఘంటసాల నేషనల్ ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు టి.విజయకాంత్ గతంలో 108 రోజుల ఘంటసాల మాస్టర్ ఆరాధన మహోత్సవాలను నిర్వహించడమే కాకుండా తిరుపతిలో ఘంటసాల మాస్టర్ కాంస్య విగ్రహాన్ని అప్పటి తమిళనాడు గవర్నర్ కొనిజేటి రోశయ్య ద్వారా ఆవిష్కరణ చేయించి ఘంటసాల మాస్టర్ పై తనకున్న ప్రేమను చాటుకున్నారని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అభినందించారు. ఇటువంటి మంచి సంగీత విభావరులను ప్రతినెలా ఏర్పాటు చేయాలని సంగీత ప్రియులు కోరారు.

# మార్కాపురంలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు

## - ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కందుల

## - సీనియర్ నాయకుల సన్మానం - ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ





**మార్కాపురం, మార్చి 29, ప్రభాతవార్త**





తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మార్కాపురం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయుడు బజార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టుకే ఒక చరిత్ర అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ గారు ఎంతో దూరదృష్టితో పార్టీని స్థాపించారని కొనియాడారు. పార్టీ స్థాపన తరువాత తక్కువ కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని తెలిపారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని మరింత బలోపేతం చేసి అన్ని వర్గాల పార్టీగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే ద్విచక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. మార్కాపురం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ సహకారంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమానికి ముందు కంభం బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మార్కాపురం జనరల్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డిని సన్మానించిన

## టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్

**ముండ్లమూరు, మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలోని వేముల గ్రామ పంచాయతీ సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డిని 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ చేసిన సేవలను గుర్తించి సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డిని టీడీపీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని ఎప్పటికి మర్చిపోవడం జరగదని, ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కృషి చేయాలని వారన్నారు. గ్రామంలో ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సర్పంచ్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపను చంపిన ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్‌కు హాజరుపరిచిన పోలీసులు




**త్రిపురాంతకం, మార్చి 29,ప్రభాతావార్త**
మండల కేంద్రమైన త్రిపురాంతకంలో మోటకట్ల శివారెడ్డి అనే అతనికి షేక్ బాజీబి అనే మహిళతో మూడు సంవత్సరాల నుండి అక్రమ సంబంధం కలిగి ఉన్న విషయాన్ని మోటకట్ల శివారెడ్డి కూతురు 9సంవత్సరాల వయసు గల తులసి వందన ఈ విషయాన్ని బహిర్గతం చేస్తుందనే భయంతో తులసి వందనను నిద్రపోతున్న సమయంలో గుట్టు చప్పుడు కాకుండా తీసుకువెళ్లి మెడకు వైరుతో బిగించి, నోట్లో గుడ్డలు కుక్కి, రోకలి బండతో తలపై కొట్టి చంపారు. చనిపోయిన పాపను దుప్పట్లో చుట్టి మంచం కింద పెట్టేసి ఇంటికి తాళం వేసి బాజీబీ పరార్ అయింది. పాప కనిపించకపోవడంతో తన తల్లి ఈశ్వరమ్మ ఇంటి పరిసరాలు కలియ తిరిగి చూసి ఎక్కడ కనిపించకపోయేసరికి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి తాళం వేసి ఉన్న బాజీబీ ఇంటిపై అనుమానంతో ఇంటికి వేసిన తాళమును పగలకొట్టి చూడగా దుప్పటితో చుట్టబడి ఉన్న మూటను బయటకు తీయగా అప్పటికే చనిపోయిన పాప కనబడినది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయపై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకమైన సూచనలు డిఎస్పి ఇవ్వాగ స్థానిక సిఐ అస్సాను, ఎస్సై శివరామయ్యలు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి బాజీబీని అదుపులోకి తీసుకొని విచారించగా తులసి వందనను తండ్రి శివారెడ్డి, ప్రియురాలు బాజీబీ కలిసి హత్య చేసినట్టు దర్యాప్తులో రుజువైంది. ఈ విషయాన్ని త్రిపురాంతకు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం మార్కాపూర్ డిఎస్పి యు నాగరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు నిందితులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ అస్సాను, ఎస్సై శివరామయ్యలు పాల్గొన్నారు.

## నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే వ్యక్తిత్వం, నైపుణ్యాలు అవసరం

- కమల హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు
- భావోద్వేగాల మధ్య జ్ఞాపకాల సందడి




**మార్కాపురం, మార్చి 29 ప్రభాతవార్త**
స్థానిక కమల హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని ఈసారి కూడా జూనియర్ విద్యార్థులు ఎంతో ఆత్మీయంగా నిర్వహించి, సీనియర్ విద్యార్థులకు భావోద్వేగపూరిత వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ విద్యా ప్రయాణానికి మార్గదర్శకంగా నిలిచింది. పాఠశాల కరెస్పాండెంట్ పి పవన్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే మంచి వ్యక్తిత్వం (క్యారెక్టర్ ) మరియు నైపుణ్యాలు (స్కిల్స్ ) అత్యవసరమని పేర్కొన్నారు. ఈ లక్షణాలను పాఠశాల దశలోనే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా స్వరూప్ రంజన్ మాట్లాడుతూ ఆత్మప్రేరణ, ఆత్మ నియంత్రణ కలిగిన విద్యార్థులే జీవితంలో తమ లక్ష్యాలను సాధించగలరని ప్రేరణాత్మకంగా తెలిపారు. చివరగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుని, కార్యక్రమానికి ఉత్సాహభరిత ముగింపు ఇచ్చాయి. ఈ వీడ్కోలు వేడుక 10వ తరగతి విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ పి పుల్లయ్య, కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**మార్కాపురం, మార్చి 29,ప్రభాతవార్త**
మార్కాపురం కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా అర్జీల రూపంలో రాసుకుని సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కాపురం జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆమె కోరారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- రూ.14.97 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- 940 మంది రైతుల నుంచి 6727 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**మార్కాపురం, మార్చి 29,ప్రభాతవార్త**
కేఎంఎస్ 2025-26 సంవత్సరానికిగాను మార్కాపురం జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. మొత్తం 10క్లస్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 940మంది రైతుల వద్ద నుండి 6727.120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. సేకరించిన ధాన్యాన్ని అవసరాలకనుగుణంగా 12రైస్ మిల్లులకు రవాణా చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కొనుగోళ్లకు సంబంధించిన రూ.14 కోట్ల 97 లక్షలను మద్దతు ధరగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ విసి, ఎండి ఆదేశాల మేరకు మార్చి 29, 2026తో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసినట్లు జిల్లా మేనేజర్ జి వరలక్ష్మి వెల్లడించారు. ఇదిలా ఉండగా, రబీ 2025-26 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏప్రిల్ 3, 2026 నుండి అందుబాటులోకి రానున్నాయి. రైతులు తమ పండించిన ధాన్యాన్ని ఈ కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చని తెలిపారు.

## మార్కాపురంలో సామూహిక గృహ ప్రవేశాలు

**మార్కాపురం, మార్చి 29, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లాలో సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాన్ని మార్చి 30న నిర్వహించనున్నట్లు జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి ఎస్ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ నగర్ సచివాలయ పరిధిలో సోమవారం సాయంత్రం 4గంటలకు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

## అట్టహాసంగా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**రాచర్ల, మార్చి 29, ప్రభాతవార్త**
రాచర్ల మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు జండాలు ఎగురవేసి కేకులు కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి పార్టీ ఆవిర్భావానికి గల ముఖ్య విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనుమలవీడులో అంబవరం శ్రీనివాస్‌రెడ్డి, రాచర్లలో యోగానంద్, జీవనేశ్వర్ రెడ్డి, ఆకవీడులో లక్ష్మిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, చోళవీడులో బత్తిని రామకృష్ణ, రాజశేఖర్, జెపి చెరువులో తిరుపాల్ ఆదినారాయణ, అనుములపల్లిలో సిరిగిరి వెంకటపతి, గౌతవరంలో పాపిశెట్టి శ్రీనివాసులు, కాల్వపల్లిలో ముత్తుముల రాజశేఖర్‌రెడ్డి, ఫారంలో డి.ఖాసిం, పాలకవీడులో ఎన్ శ్రీనివాసులు, సోమిదేవిపల్లిలో బి నాగేశ్వర్ రెడ్డి, ఆర్ రమణ, ఒద్దులవాగు పల్లిలో ఏ శ్రీనివాసరెడ్డి, గుడిమెట్టలో ఆర్ కాశిరెడ్డి, యడవల్లిలో భవనం పుల్లారెడ్డి, గోపి, సత్యవోలులో బి సయ్యద్‌మియాలు స్థానిక నాయకులతో కలిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తురిమెళ్ళలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**కంభం, మార్చి 29 ,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో చావిడి దగ్గర పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, టిడిపి నాయకులు కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ వీరమ్మ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించి నిరుపేదలకు రూ.2లకే కిలో బియ్యం, పక్కా గృహాలను అందించారని తెలిపారు. ఆయన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలను చేపట్టి నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచారని, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నారిశెట్టి కరుణాకర్, తురిమెళ్ళ, మదారుపల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో వైసీపీకి స్థానం నిల్ - మళ్లీ మేమే గెలుస్తాం

- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు మార్చి 29, ప్రభాతవార్త**
కందుకూరు నియోజకవర్గంలో ఇక వైసీపీకి గెలిచే పరిస్థితిలేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇందుకు నిదర్శనమే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమమేనని ఆయన అన్నారు. తెదేపా పాలన పట్ల ప్రజలు పూర్తిసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 2029లో వైసిపి మళ్లీ అధికారంలోకి వచ్చే సమస్య లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. రానున్న ఎన్నికల్లో తన విజయాన్ని ఎవరు ఆపలేరని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజల ముంగిటకు చేర్చాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఆదివారం తెదేపా 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత తెదేపా జెండా ఆవిష్కరించారు. కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిమిత్తం స్వర్గీయ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని బలమైన శక్తిగా తయారు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. యువనేత లోకేష్ అభివృద్ధితోపాటు కార్యకర్తల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు చెప్పారు.

### త్వరలో లోకేషే సీఎం : ఎమ్మెల్యే

రాష్ట్రప్రజల కోరిక మేరకు త్వరలోనే లోకేష్‌ను ముఖ్యమంత్రిగా చూస్తామని ఇంటూరి నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానించిందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ సారథ్యంలో రాష్ట్రం తిరుగులేని శక్తిగా మారిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరైందన్నారు. జగన్ చేసిన అన్యాయాన్ని అన్ని వర్గాల ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఎమ్మెల్యే ఇంటూరి చెప్పారు. కార్యకర్తలను లోకేష్ కంటికిరెప్పలా కాపాడుకుంటున్నారన్నారు. ఎన్నికలకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా కష్టపడుతున్నారన్నారని తెలిపారు,

### సీనియర్‌లకు సన్మానం :

పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుదీర్ఘకాలం పార్టీకి సేవలందించిన పలువురి కార్యకర్తలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాలువా కప్పి సన్మానించారు. ఉలవపాడు తెదేపా మండల అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు నుంచి ఈదర వెంకటరమణమ్మ, బత్తిన ఆదెమ్మ, కొచ్చెర్ల శ్రీను, షేక్ నజీర్, కొత్త వెంకటేశ్వర్లు, లంకెనపల్లి బాలబ్రహ్మాచారి, వీరేపల్లి నుంచి కందగడ్ల సత్యం, వీఆర్ కోట నుంచి వంకాయలపాటి మాల్యాద్రి, గుడ్లూరు నుంచి జొన్నలగడ్డ రమణమ్మ, మేకపోతుల రాఘవయ్య, పలుకూరు నివాసి యడ్లపల్లి వెంకట నరసింహం, కొండికందుకూరుకి చెందిన రెబ్బవరపు మాల్యాద్రి, చుండికి చెందిన మాలకొండ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, పోకూరు నివాసి బెంజిమన్‌లను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అలాగే సోషల్ మీడియా విభాగంలో చురుకుగా సేవలందిస్తున్న మోతుకూరి చినపర్వతాలు, షేక్ మున్నా, కందుకూరుకు చెందిన చుండూరి శ్రీను, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, భవనాసి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, మచ్చా మనోహర్, నాదెండ్ల మధు, నల్లూరి సూర్యనారాయణ, జక్కుల శ్రావణ్, మధిర బ్రహ్మారూప్ లను కూడా ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత వడ్లమూడి సురేష్, టెలికాం డైరక్టర్ గుర్రం మాల్యాద్రి, తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం షేక్ రఫీ, షేక్ రూబీ, చదలవాడ కొండయ్య, కల్లూరి శైలజ, పువ్వాడి మోనిక, ముచ్చు లక్ష్మిరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## బలిజపాలెంలో ఎమ్మెల్యేకి స్వాగతం



**కందుకూరు మార్చి 29, ప్రభాతవార్త**
తెదేపా ఆవిర్భావదినోత్సవ సందర్భంగా కందుకూరు పడమటి బలిజపాలెంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. శాలువాతో సన్మానించారు. 28వ వార్డు అధ్యక్షుడు శిగా శ్రీనువాసులు ఆద్వర్యంలో టీడీపీ ఆవిర్భావదినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బలిజపాలెం నేతలు శిగా ప్రభాకరరావు శిగా శ్రీనివాసులు, గోకరాజు మాధవరావు, రవికుమార్, దారం బుజ్జిబాబు, దారం శ్రీనివాసులు ఆర్‌కె రామకృష్ణ, శిగా భూపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలిజపాలెం అభివృద్ధికి కృషిచేయాల్సిందిగా నేతలు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నారు.

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం, మార్చి 29, ప్రభాతవార్త**
స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా గోడపత్రికను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయ అధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవాల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేవస్థానం అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయని ఏప్రిల్ 1, 2026న అంకురార్పణ, ఏప్రిల్ 2, 2026న స్వామివారి కళ్యాణం, ఏప్రిల్ 3, 2026న చంద్ర వాహనం (సాయంత్రం 4 గంటలకు ప్రారంభం), ఏప్రిల్ 4, 2026న సింహ వాహనం (రాత్రి 7 గంటలకు), ఏప్రిల్ 5, 2026న శేష వాహనం (రాత్రి 7 గంటలకు), ఏప్రిల్ 6, 2026న వ్యాఘ్ర వాహనం (రాత్రి 7 గంటలకు), ఏప్రిల్ 7, 2026న హంస వాహనం, ఏప్రిల్ 8, 2026న హనుమంత వాహనం, ఏప్రిల్ 9, 2026న గరుడ వాహనం, ఏప్రిల్ 10, 2026న గజ వాహనం, ఏప్రిల్ 11, 2026న రథోత్సవం, ఏప్రిల్ 12, 2026న అశ్వ వాహనం ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసుల రెడ్డి, శ్రీ లక్షి ్మ చెన్నకేశవ స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, వక్కలగడ్డ మల్లికార్జున, ఆలంపల్లి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## కందుకూరులో తెదేపా ఆవిర్భావ దినోత్సవం

- పట్టణంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే



**కందుకూరు మార్చి 29, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కందుకూరు పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెదేపా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిధిగాపాల్గొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి తెదేపా కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు. తెదేపాకు వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినదించారు. ప్రధాన కూడళ్లలోని టీడీపీ జెండా ఆవిష్కరించారు. తొలుత ఎన్టీయార్ సర్కిల్‌లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంచారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెదేపా ఆవిర్భావం సాధించిన విజయాలు, సేవ కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. గుండంకట్ట రోడ్డు, పడమటి బలిజపాలెం, కోవూరు రోడ్డులో ఆర్టీసీ కూడలిలో తెదేపా జెండా ఆవిష్కరించారు. జ్యోతిరావు పూలే, ప్రకాశం పంతులు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదుపరి అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లోని పోలేరమ్మ అరుగు వద్ద జెండా ఆవిష్కరించారు. స్కందపురి సేవసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. తదుపరి పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్, అభ్యుదయ పాఠశాల, పోతురాజుమిట్ట ప్రాంతాలలో పార్టీ జెండాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ హోదాల్లో గల తెదేపా నేతలు వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, పోకూరి రాంబాబు, షేక్ సలాం, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, ముచ్చు శ్రీను, మహిళానేతలు కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మిరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## గురువారెడ్డిపాలెంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గురవారెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం నాడు 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు నలుమూల్పు సుబ్బారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేశం పార్టీ జెండాను టీడీపీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వలేటి తిరుపస్వామి, నలుమోతు శ్రీనివాసరావు, మద్దినేని శ్రీనివాసావు, పాతూరి రాంబాబు, దావులూరి అనిల్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 4 తరగతి ఉద్యోగుల అధ్యక్షుడుగా కొండయ్య




**కందుకూరు మార్చి 29, ప్రభాతవార్త**
కందుకూరు డివిజన్‌లోని ప్రభుత్వశాఖల్లో పనిచేయుచున్న 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా కందుకూరు పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగి కొచ్చర్ల మాలకొండయ్య, కార్యదర్శిగా సబ్‌కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి ఆదిమూలం శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఆదివారం కందుకూరు ఎన్జీవో కార్యాలయ ఆవరణలో ఈ సంఘ ఎన్నికలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా 4వ తరగతి ఉద్యోగులు సంఘ అధ్యక్షులు కోమటిగుంట వెంకటేశ్వర్లు, కోశాధికారి గోసు సుబ్బరాయుడులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని 7మండలాలకు చెందిన పలువురు ఉద్యోగులు హాజరైనారు. సంఘ పాలకవర్గం నిమిత్తం కొచ్చర్ల మాలకొండయ్యకు సంబందించిన పానల్ నామినేషన్ ధాఖలు చేశారు. మరెవరూ పోటీకి రాకపోవడంతో ఈ ప్యానల్‌ను ఏకగ్రీవంగా ఎంపికచేశారు. ఇందులో అధ్యక్షకార్యదర్శులుతోపాటు ఉపాధ్యక్షులుగా చేతంశెట్టిసాయిప్రసన్న, సిహెచ్ కోటేశ్వరరావులు, సహాయకార్యదర్శులుగా కెవెస్ ప్రసాద్, బి.విజయలక్ష్మి, కోశాదికారిగా పోట్లూరు వెంకటేశ్వర్లు, ఈసీ మెంబరుగా జంగిలి ప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎంపికైనారు. వీరి పదవీకాలం మూడేళ్లు.

### ఎమ్మెల్యేతో నూతన కమిటి :

ఎన్నికల అనంతరం నూతన కమిటి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును తెదేపా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంఘానికి స్థలంతోపాటు భవన వసతిలేదన్న విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసికెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు అధ్యక్షుడు మాలకొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు గుమ్మలంపాడు నిధిలో 61వ శ్రీప్రసన్నాంజనేయస్వామి వార్షిక తిరునాళ్ల




**సంతనూతలపాడు, మార్చి 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు సమీపంలోని నిధి వద్ద ఈనెల 30న సోమవారం నాడు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 61వ వార్షిక తిరునాళ్ల ఘనంగా జరగనుంది. ఈ తిరునాళ్లకు గాను సంతనూతలపాడు, కొండపి, పొదిలి, ఒంగోలు, మద్రిపూడి, తదితర మండలాల నుండి ప్రజలు తరచూ విచ్చేస్తారు. పలు కేంద్రాల నుండి భక్తులు తిరునాళ్ళ జరిగే శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం చుట్టూ తిరిగి తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. అంతే కాకుండా వాహనాలను కూడా ఆలయాలు చుట్టూ వాటి యజమానులు ప్రదర్శింప చేయిస్తారు. ఆలయ ధర్మకర్త బొడ్డపాటి రమణారావు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ అర్చకులు అన్నా వజ్జల శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో శాండిల్య శర్మ తదితరులు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వాఇకి ఆకు పూజ వేడుకలను నిర్వహిస్తారు. మహిళలు పొంగళ్ళు పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదర్శించి స్వామివారిని దర్శించుకుని తమ తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. టీడీపీ ఆధ్వర్యంలో ఒకే విద్యుత్ ప్రభను, వైసీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా గుమ్మలంపాడు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను, గుమ్మలంపాడు గ్రామ వైసీపీ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను, సంతనూతలపాడు మండలంలోని పలు గ్రామాల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో మరొక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నారు. దీనిని మండలంలోని మద్దులూరు, పేర్నమిట్ట తదితర గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. విద్యుత్ ప్రభలపై 30న సోమవారం రాత్రి సంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు తదితరులు తదిరునాళ్లలో భాగంగా శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబుఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు టీడీపీ మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్టు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ సూచనల మేరకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో మెరుగైన అభివృద్ధి జరుగుతున్నట్టు హరిబాబు వెల్లడించారు. మొదట స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ డాక్టర్ సింగయ్య విగ్రహాలకు, అదే విధంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆడకా స్వాములు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు సాధినేని శ్రీరామమూర్తి, గుంటూరి రంగనాయకులు, చెరుకూరి చిన్న బోసులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీఎన్టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, బాపట్ల పార్లమెంట్ టీడీపీకార్యదర్శి అప్పల కుమారస్వామి, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, సంతనూతలపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, ఆలయాల చైర్మన్‌లు దుంపా సుబ్బారెడ్డి, శిఘాకొల్లి ఉమామహేశ్వరరావులు మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, ఒంగోలు ఎన్సెస్పీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ శిఘాకొల్లి వెంకట సుబ్బారావు, టీడీపీ నాయకులు ఆళ్ల అవినాష్, మార్పుడి జనార్ధన్, అంజయ్య, కోటేశ్వరరావు, కొండలరావు, రామారావు, అశోక్, మద్దిరాల శ్రీనివాసరావు, ఆనాల శ్రీనివాసరావు, ఏ.కోటమరాజు, కొప్పోలు శ్రీనివాసరావు, మట్టా పోలిశెట్టి, వి.అంకంశెట్టి, బి.రామదాసు, కొత్తపల్లి పద్మావతి, ఎన్.ఝాన్సీ, సీహెచ్ వెంకట సుబ్బయ్య, పి.భాస్కరరావు, ఎస్.శ్రీరామమూర్తి, నాదెళ్ల ఆంజనేయులు, పావులూరి సురేష్, రావుల సుబ్బారావు, బొడ్డు వెంకటరావు, ఎస్.సుబ్బనాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మద్దులూరులో దేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన టీడీపీ సీనియర్ నేత మీరయ్య



**సంతనూతలపాడు, మార్చి 29, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఆదివారం నాడు సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామంలో టీడీపీ జెండాను టీడీపీ సీనియర్ నాయకులు నువ్వుల మీరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర అభ్యున్నతకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో పాటుపడినట్టు టీడీపీ సీనియర్ నాయకులు నువ్వుల మీరయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దులూరు, గ్రామ టీడీపీ అధ్యక్షులు ధర్మవరపు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి తానికొండ సింగారావు, ఉపాధ్యక్షులు మాదాల కొండలరావు, గ్రామ టీడీపీ నాయకులు నన్నూరి నాగేశ్వరరావు, దాసరి రవి, టి.మోహన్‌రావు, భూమా వీరయ్య, చేదెళ్ళ శ్రీను, రావులపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### తక్కెళ్ళపాడులో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు :

సంతనూతలపాడు మండలం పి.తక్కెళ్ళపాడు గ్రామంలో ఆదివారం నాడు టీడీపీ నాయకులు నలుమోతు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం పార్టీ జెండాను లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నేతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిపల్లిలో ఎడ్లపందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**కంభం, మార్చి 29 ప్రభాతవార్త**
కంభం మండలం లింగోజిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఉపదేశపట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ బండలాగుడు పోటీల్లో ప్రకాశం జిల్లా దర్శి మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన గొర్ల గోపాల్ చౌదరి ఎడ్ల జత 2,913అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచి రూ.30వేల నగదును గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో మొత్తం పది ఎడ్ల జతలు పాల్గొనగా కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన పెరుమారెడ్డి నాగిరెడ్డికి చెందిన ఎడ్ల జత, గిద్దలూరు మండలం పొదలకుంటపల్లి గ్రామానికి చెందిన కడప వంశీధర్ రెడ్డికి చెందిన ఎడ్ల జత, గిద్దలూరు మండలం నరవ గ్రామానికి చెందిన నంద్యాల రామసుబ్బారెడ్డికి చెందిన ఎడ్ల జతలు 2,800 అడుగుల సమాన దూరం లాగి రెండవ స్థానంలో నిలిచి రూ.15,500 నగదు బహుమతి, కంభం మండలం లింగోజిపల్లి గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు కు చెందిన ఎడ్ల జత 2622 అడుగుల దూరంలాగి మూడో స్థానంలో నిలిచి రూ.10 వేలు, మార్కాపురం మండలం బొడిచర్ల గ్రామానికి చెందిన చల్లగాలి చిన్న చెన్నయ్యకి చెందిన ఎడ్ల జత 2400 అడుగుల దూరంలోకి నాలుగో స్థానంలో నిలిచి రూ.8వేలు నగదును గెలుపొందినట్లు తెలిపారు.

8_8.qxd 3/29/2026 11:54 PM Page 1



# టీడీపీకి కార్యకర్తలే అసలు బలం

## - టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో ఉగ్ర సందేశం






**కనిగిరి, మార్చి 29, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలు బలం అని ఎమ్మెల్యే ,ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) విగ్రహానికి ఎమ్మెల్యే ఉగ్రతో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి,పార్టీ సిద్ధాంతాల పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచి నేటి వరకు నిస్వార్థంగా సేవలందిస్తున్న కార్యకర్తలే టీడీపీ బలానికి మూలస్తంభమని తెలిపారు. సీనియర్ కార్యకర్తల త్యాగాలు, కృషి వల్లే పార్టీ ఈ స్థాయికి చేరుకుందని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చిన ఆయన పార్టీకి విశేష సేవలు అందించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ కార్యక్రమాలను కేడర్‌తో కలిసి వీక్షించారు. ఈ వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు,కనిగిరి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కొండాకృష్ణారెడ్డి,గాయం తిరుపతిరెడ్డి,సానికొమ్ము తిరుపతిరెడ్డి,ఇంద్రభూపాల్‌రెడ్డి,బొల్లా నరసింహారావు, వేమూరి రాధయ్య, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో పసుపు పండుగ

## - కనిగిరి మున్సిపాలిటీలో టీడీపీ ఆవిర్భావ వేడుకల సందడి





**కనిగిరి, మార్చి 29, ప్రభాతవార్త**

శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. వార్డుల్లో కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ కీర్తి ప్రతిష్టలను పొగుడుతూ జై తెలుగుదేశం.. జై ఎన్టీఆర్ జై ఉగ్ర నరసింహారెడ్డి అని నినాదాలు చేశారు. కనిగిరి తెలుగుదేశం పార్టీ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, ఆధ్వర్యంలో ఒకటో వార్డు నుంచి 20వ వార్డు వరకు ప్రతి వార్డులో వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కేఎస్సెస్ కుటుంబ సభ్యులు సమక్షంలో టీడీపీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను స్మరించుకుంటూ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దోసపాటి బ్రహ్మం గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు బుల్ల బాలబాబు, షేక్ ఖాజా రహమాన్, గుడిపాటి ఖాదర్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, రీటా ఫయాజ్, మస్తాన్‌బాబు, వెన్న శ్రీనివాస్‌రెడ్డి, ఉండేలా శ్రీనివాసులురెడ్డి, ఐవీ నారాయణ, చిరంజీవి, నారపుశెట్టి నరసయ్య నాయుడు, తమ్మినేని సురేంద్రరెడ్డి, నజుముద్దీన్, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, ఎడవల్లి మనోజ్ కుమార్ రెడ్డి, పొతూరు నాగ, షేక్ ఇస్మాయిల్, పైడిమర్రి సత్యనారాయణ, ఏఎంసీ డైరక్టర్ శ్రీనివాసులు, షేక్ యద్దాన్ భాష, కొబ్బరిబోండాల సుబ్బారావు, చిలకపాటి లక్ష్మయ్య, పచ్చవ చంద్రశేఖర్, పాలూరి రవి, సత్యం, పెన్నా వెంకటేశ్వర్లు, చింతం కిరణ్, అంజి నాయుడు, నరసింహం, తాజుద్దీన్, ఐటీడీపీ కుటుంబ సభ్యులు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేడుకలతో ప్రతి వార్డు పసుపు జెండాలతో కళకళలాడుతూ పండగ వాతావరణాన్ని తలపించింది.

### డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నగదు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**సీఎస్‌పురం, మార్చి 29, ప్రభాతవార్త**



కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుని కనిగిరి అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు ఆదివారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో నూతనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు కావాలని కోరారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు అంబేద్కర్ విగ్రహానికి రూ.1,01,116 నగదు అందజేశారు.ఈ సందర్భంగా కదిరి బాబురావుకి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాటి శేషయ్య, గోన ప్రతాప్, ఎం.యర్రయ్య,కత్తి తిరుపాలు,కే.దశరధ,ఆర్.కోటయ్య,షేక్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ గొప్ప యుగపురుషుడు

**కురిచేడు, మార్చి 29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు గొప్ప యుగపురుషుడని దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండల కేంద్రమైన కురిచేడులో ఆదివారం నాడు జరిగిన 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ప్రధాన కూడలిలో ఆ పార్టీ జెండా ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే ఎన్టీఆర్ రాజకీయ అరంగేట్రం తరువాత పెను మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహాపురుషుడు ఆయన అన్నారు. మండలంలోని కార్యకర్తలందరూ ఆయన జీవితాన్ని స్పూర్తిగా తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేసి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు లలిత్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పిడతల నెమిలయ్య, నాయకులు షేక్ సునీల్, గద్దం బాలయ్య, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా మట్టల ఆదివారం

**పుల్లలచెరువు, మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణం,గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఈత మట్టలతో ఊరేగింపులు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చర్చిలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తుల రద్దీ కనిపించింది. మండల కేంద్రమైన పుల్లలచెరువులో క్రైస్తవ భక్తి భావాలు ఉట్టిపడేలా తెలుగు బాప్టిస్టు సంఘం సండే స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్దనా ర్యాలీ ఆదివారం అందరిని ఆకట్టుకుంది. గుడ్ ఫ్రైడేకు ముందు జరిగే మట్టల ఆదివారం ఆచారంలో భాగంగా చిన్నారులు వీధి వీధి తిరుగుతూ హోసన్న జయం హోసన్నా జయం.. రాజుల రాజుకే జయం.క్రీస్తు ఆజుకే జయం.. అంటు నినాదాలు చేస్తూ భక్తి శ్రద్దలతో జయ ధ్వానాలు చేశారు. చిన్నారుల ఉత్సాహం, వారి స్వచ్ఛమైన భక్తి భావాలు చూసిన స్థానికులు కూడా కాసేపు ఆగి ఆశీర్వాదాలు అందించారు. చేతుల్లో ఆకులు కొమ్మలు, క్రైస్తవ చిహ్నాలతో అలంకరించుకున్న విద్యార్థులు శాంతి, ప్రేమ, సహనానికి ప్రతీకగా నిలిచారు. గ్రామంలోని ప్రధాన వీధులన్నింటిలో ర్యాలీ కొనసాగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా సండే స్కూల్ టీచర్ బడిపాటి యేసురత్నం మాట్లాడుతూ గుడ్ ఫ్రైడేకు ముందు జరిగే మట్టల ఆదివారం క్రైస్తవ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు లింగంగుంట్ల మరియదాసు, దొరడ్ల యోగయ్య, ఆరేవుల రాజశేఖర్ ప్రతాప్(జెన్ను), లింగంగుంట్ల నిరీక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అసెంబ్లీలో తీర్మానాలు

## - కూటమి ప్రభుత్వంపై చింతలపూడి విమర్శలు

**అద్దంకి , మార్చి 29,ప్రభాతవార్త**



వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అసెంబ్లీ తీర్మానాలు, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజధాని పేరిట వేల కోట్ల అవినీతి,లక్ష కోట్ల నిధులు ఎక్కడి నుండి తెస్తారో చెప్పాలని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కల్తీ లేని వస్తువు లేదనే స్థాయికి పాలన దిగజారింది, తాగే నీటి నుండి పాల వరకు అంతా కల్తీయే, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా, ఉన్నది లేనట్లుగా చిత్రీకరిస్తోంది, పవిత్రమైన టీటీడీ ఆలయ చైర్మన్‌కు సంబంధించిన అభ్యంతరకర వీడియోలు బయటకు వచ్చినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు, దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎంపీ డ్రగ్స్ కేసులో దొరికినా, స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపడం దారుణం, నిన్న అసెంబ్లీలో అమరావతిని శాశ్వత రాజధానిగా చేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ఒక "డైవర్షన్ డ్రామా", గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా విభజనకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు, కానీ కేంద్రం పట్టించుకోలేదు, ఇప్పుడు కూడా కేంద్రంలో పొత్తులో ఉన్న ప్రభుత్వం ద్వారా చట్టబద్ధత కల్పించకుండా, అసెంబ్లీ తీర్మానాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు, నిజంగా చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీతో పాటు మండలిలో ఎందుకు తీర్మానం చేయలేదు, సెకండ్ ఫేజ్ ల్యాండ్ పూలింగ్ వల్ల రాజధాని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు, నాయకులను నిలదీసే పరిస్థితి ఉంది, రాజధాని డెవలప్‌మెంట్‌కు ఎకరాకు రూ. 2 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వమే చెప్పింది, అంటే 50 వేల ఎకరాలకు దాదాపు లక్ష కోట్లు కావాలి. అప్పుల్లో ఉన్న రాష్ట్రం ఈ నిధులు ఎక్కడి నుండి తెస్తుంది, అడుగుకు రూ. 11,000 ఖర్చు చేయడం లగ్జరీ కాదా, ఈ టెండర్ల పర్సంటేజీలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి, రాజధాని పేరుతో జరుగుతున్న పనులపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగితే ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు, 2030 దరఖాస్తులు వేసినా స్పందన లేదు, ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల మీద లోన్లు తీసుకుని రాష్ట్రాన్ని ముంచేస్తున్నారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజధానికి వ్యతిరేకం కాదు, కానీ రాజధాని పేరుతో జరుగుతున్న అంతులేని అవినీతిని మాత్రమే ప్రశ్నిస్తున్నాం అంటూ డాక్టర్ చింతలపూడి పేర్కొన్నారు.

# పుట్టా వారి పాలెం విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## - మంత్రి గొట్టిపాటి ప్రత్యేక శ్రద్ధతో వెలుగుల ఆరంభం

## - యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం

**సంతమాగులూరు ,మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలోని పుట్ట వారి పాలెం లో సుదీర్ఘ కాలంగా నేలకొన్న విద్యుత్ సమస్యకు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. మంత్రి ఆదేశాల మేరకు పుట్టవారిపాలెం గ్రామంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్దరణ పనులు, ఆదివారం నుండి యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యాయి. ఈనెల 9 వ తేదీన మంత్రి పుట్టవారిపాలెం సందర్శించిన సందర్భంగా, గ్రామస్తులు అక్కడి కరెంటు స్తంభాల లైన్లు దెబ్బతిన్నాయని వివరించారు. దీనిపై మంత్రి తక్షణమే స్పందించి, విద్యుత్ శాఖ అధికారులకు వాటిని పునరుద్ధరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు.ఇటీవలి కాలంలో పుట్టవారిపాలెం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడంతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. అదే విధంగా కొత్త విద్యుత్ కనెక్షన్లు కూడా అధికమయ్యాయి. వ్యాపార రంగం అభివృద్ధి చెందడంతో, పెరిగిన అవసరాలకు అనుగుణంగా నూతన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను సూచించారు.పుట్టవారిపాలెం గ్రామంలో 300 నూతన విద్యుత్ స్తంభాలు,2 నూతన 100 కే.వీ.ఎ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురుయాదవ్, అద్దంకి విద్యుత్ శాఖ ఈ.ఈ నల్లూరి మస్తానరావు, ఏ.ఈ దీపక్ రెడ్డి ,మాజీ ఎంపీపీ కొండలు, మాదల సుబ్బారావు, సింబోతుల వీరయ్య, అద్దంకి వెంకటేశ్వర్లు, మభూసైదా,తదితరులు పాల్గొన్నారు.గ్రామ సమస్యపై తక్షణమే స్పందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ మంత్రికి పుట్టవారిపాలెం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# విత్తనాల గోల్‌మాల్ ఆరోపణలపై విచారణ

**చిన్నగంజాం(చీరాల), మార్చి 29, ప్రభాతవార్త**

చిన్నగంజాం మండలంలో రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీలో గోల్‌మాల్ జరిగిందని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు విచారణ జరిపారు. విచారణ జరిపిన అధికారులు ఆరోపణలు అవాస్తవమని నిగ్గు తేల్చారు. వ్యవసాయ శాఖ ద్వారా కర్లపాలెం మండలం యాజలి ఎఫ్‌పీవో స్వచ్ఛంద సంస్థ వారి ద్వారా రైతులకు వేరుశనగ కాయలకు బదులుగా విత్తన పప్పు రూపంలో విత్తన శుద్ధి చేసి నేరుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. మండల వ్యవసాయాధికారి చిన్నగంజాం వారి కార్యాలయం నందు ఉంచి రైతులకు పంపిణీ చేయబడలేదు. విత్తనం కోరిన రైతులకు నేరుగా స్వచ్ఛంద సంస్థ వారి ద్వారా మాత్రమే పంపిణీ చేయబడింది, ఆయా గ్రామాల రైతులు వద్ద నుండి ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. ఈ విషయంకు మీకు ఈనెల 26న ఉప్పుగుండూరు నందు కలిసి తెలియజేశారు. తదుపరి పలు మార్లు చరవాణి ద్వారా కూడా మాట్లాడం జరిగింది. మీకు ఈ ఎండార్స్‌మెంట్ వాట్సప్ ద్వారా పంపుచున్నాను అని మండల వ్యవసాయాధికారి తెలియజేశారు.

# ఘనంగా రొండా పట్టాభిరామ్‌రెడ్డి దశదినకర్మ

**వేటపాలెం, మార్చి 29, ప్రభాతవార్త**



వేటపాలెం మండలానికి చెందిన మాజీ ఎంపీపీ రొండా పట్టాభిరామ్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు కార్యక్రమానికి హాజరై రొండా పట్టాభిరామ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మరణించిన నేతకు తమ సంతాపాన్ని తెలియజేశారు. పట్టాభిరామ్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకుంటూ ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# వైద్యులు మల్లిఖార్జునరెడ్డికి ఘన సన్మానం

**పామూరు, మార్చి 29, ప్రభాతవార్త**



శ్రీరామనవమి సందర్భంగా రాచూరి వారి వీధిలో వెలసినటువంటి శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళం ఇచ్చిన ప్రముఖ వైద్యులు మల్లిఖార్జునరెడ్డిని రాచూరి వీధి కోదండ రామస్వామి దేవస్థానం నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ రాచూరి గణపతి, రాచూరి నారాయణ, రాచూరి సాయి, రాచమడుగు వేణు, గాజులపల్లి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

### పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం

**పామూరు, మార్చి 29, ప్రభాతవార్త**



కంభం మండలంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో బీజేపీ మండల అధ్యక్షులు బాదం కిషోర్ అధ్యక్షతన న్విహించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్– 2026 కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించిన బీజేపీ సీనియర్ నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య(జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ కో కన్వీనర్) ప్రకాశం జిల్లా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కోకన్వీనర్.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాగులుప్పలపాడు, మార్చి 29, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా దేశం పార్టీ అధ్యక్షురాలు గూడూరు ఝాన్సీరాణి, మాజీ సర్పంచ్ గొల్లపూడి సుబ్బయ్య, జిల్లా డైరీ మాజీ డైరక్టర్ చుండూరి నాగేశ్వరరావు, కల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

**చౌటపాలెంలో :**



మండలంలోని చౌటపాలెంగ్రామంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మోహన్‌రావు, ఈదర రాజశేఖర్, జాగర్లమూడి వెంకటేశ్వర్లు,రాజశేఖర్, కాట్రగడ్డ రమేష్, కాలేషా, శివాజీ, పోకూరి రవి, ఘట్టమనేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వివాహా వేడుకలలో పాల్గొన్న చింతలపూడి

**అద్దంకి , మార్చి 29, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో అదివారం కొప్పరపు చిన్న వన్నూర్ సాహెబ్ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో 37 మందికి సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి

**సంతమాగులూరు, మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలో కామేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 37 మంది విద్యార్థులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు సులభంగా పాఠశాలకు చేరుకునేలా చేయడం, వారి విద్యాభ్యాసానికి ఎటువంటి అంతరాయం కలగకుండా చూడడమే నా లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### కామేపల్లిలో ఘనంగా టిడిపి అవిర్బావ దినోత్సవం : పాల్గొన్న మంత్రి

**సంతమాగులూరు, మార్చి 29, ప్రభాతవార్త**




మండలంలోని కామేపల్లిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నాకు ఆనందంగా ఉంది అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అదివారం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామేపల్లిలో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఈ సందర్భంగా గర్వంగా గుర్తుచేసుకుంటున్నాను అని ఆయన అన్నారు. సినీ నటుడికి రాజకీయాలు ఏమి తెలుసని ఎంతో మంది హేళన చేసినప్పటికీ, స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజల ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచి రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి, గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే కాకుండా, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి సామాజిక న్యాయానికి బాటలు వేసిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకే మన ప్రతి అడుగు కొనసాగుతుందని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.

# వెంకటేష్‌ను పరామర్శించిన మంత్రి

**సంతమాగులూరు , మార్చి 29, ప్రభాతవార్త**



మండలంలోని అడవిపాలెం గ్రామంలో ఒంగోలు వెంకట్రావు కుమారుడు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో అదివారం వారి ఇంటికి వెళ్లి వెంకటేష్ ను పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.

# కాకానిపాలెంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**అద్దంకి , మార్చి 29, ప్రభాతవార్త**



అద్దంకిలోని కాకాని పాలెం మండపం ఎన్టీఆర్ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. తెలుగు మహిళలు జండా ఆవిష్కరించారు. అన్నగారి విగ్రహామునకు పూలమాల పూలతో ఘనమైన నివాళులు అర్పించారు. నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో నలుగురు మహిళలు , ఎనిమిది మంది పురుషులు తెలుగుదేశం పార్టీ సీనియర్ సిటిజన్స్ కు పార్టీ కండువాలు కప్పి అన్న ఎన్టీఆర్ మేమెంటోస్ ను అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ, తెలగతోటి కొండమ్మ,మాదాల బాల త్రిపుర సుందరి దేవి, నర్రా మహాలక్ష్మి, బచ్చల వెంకయ్య, వంటేలు హనుమంతరావు, పసుమర్తి చిన్నకోటయ్య, మక్కెన హనుమంతరావు ( ఆర్టీసీ చిన్న ), మిద్దె బోయిన ఆంజనేయులు, షేక్ మహబూబ్ మెకానిక్, నరిసెట్టి లక్ష్మణ్,మాదాల అంజయ్య, మొత్తం 12 మందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాగినేనిరామకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, కాకానిఅశోక్, అరిగల నాగరాజు, పొడపాటి మోహనరావు, సంధిరెడ్డి రమేష్,కాకాని హనుమంతరావు,గోవాడ శ్రీకాంత్,చేబ్రోలు వెంకటసుబ్బయ్య, చెన్నుపాటి వీరాంజనేయులు, మల్లాది శ్రీనివాసరావు,షేక్ అంజి, షేక్ ఖాసిం, మోహన్ చందు, నర్రా సుధాకర్, సుబ్బారావు, శీను తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ నదిలో పసుపు జెండా రెపరెప

**అద్దంకి , మార్చి 29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మణికేశ్వరం సమీపంలోని గుండ్లకమ్మ నదిలో పడవులపై పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేతబూని నదిలో ప్రయాణించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి జేజేలు కొడుతూ, ఎన్టిఆర్ జోహోర్, అంటూ జై చంద్రబాబు, జై గొట్టిపాటి అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, బలరామరెడ్డి, మాథ్యూస్, రూబేను తదితరులు పాల్గొన్నారు.

# పోతన రచనలపై వక్తల ప్రశంసలు

**అద్దంకి , మార్చి 29, ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక కమఠేశ్వరస్వామివారి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం లక్కరాజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సంకా సుబ్రహ్మణ్యం (బాబు) జ్యోతి ప్రజ్వలన చేశారు. పోతన కవితా వైభవాన్ని తెలియ జేయటానికి ఏర్పాటు చేసుకున్న ఈ సాహిత్య సమావేశంలో ప్రధానవక్త పాటిబండ్ల శ్రీమన్నారాయణ అద్వైత భక్తితత్వాన్ని ప్రతిపాదించే పోతన భాగవతంలో అడుగడుగునా అమృత తుల్యమైన పద్యాలు అగుపిస్తాయని ఆయన అన్నారు. పోతన తెలుగుకవి కావటం ఆంధ్రులు చేసుకున్న అదృష్టం అని పాటిబండ్ల అన్నారు. ధూర్జటి కవీంద్రునికి, రామదాసుకు పోతన పద్యాలు మార్గదర్శకమైనవని దేవపాలన అన్నారు. పోతన పద్యాలు హృదయఫలకాలపై చెరగని ముద్ర వేస్తాయన్నారు డి.వి.యం.సత్యనారాయణ స్త్రీలు, చిన్నపిల్లలుకూడా పోతన పద్యాలను కంఠస్థం చేస్తారని,అంత లలితంగా పోతన పద్యాలుంటాయన్నారు.నారాయణం బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పోతన భాగవతం చదివాక ఇంకే రచనలూ చిత్తాన్ని ఆకర్షించవన్నారు.గాడేపల్లి దివాకరదత్‌మాట్లాడుతూ అంబుజోదర దివ్య పాదారవిందములనే నమ్ముకున్న పోతన శ్రీకృష్ణుని లీలలను వర్ణించడంలో పరవశించి పోతాడన్నారు. విశ్వసాహిత్యంలోనే మందారమకరంద మాధుర్యమున తేలే పోతనగారి పద్యాలకు సరితూగే పద్యాలు లేవన్నారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి. కె.అనిలకుమారసూరి మాట్లాడుతూ పోతన భాగవత పద్యాలు చదివిన జిహ్వే జిహ్వ అని, పోతన భాగవత గ్రంథాన్ని పట్టుకున్న చేతులే చేతులని అన్నారు. వారణాశి రఘురామశర్మ భాగవత మహాకావ్య పఠనం సర్వపాపహరం అని ఘంటాపథంగా చెప్పొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమనేని వెంకట్రావు, షేక్ మహమ్మద్ రఫీ, ఆర్.వి.రాఘవరావు, వర్ధ్యం సీతారామ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

